# మనసులో

రచన: శ్రీ అడారి వెంకటరమణ

ఆ ఇల్లు పాడుపడ్డదే. అయితేనేం అందులో ఉండే మనుషులు దేవతలు. అందుకే ఆ ఇల్లన్నా, వాళ్ళన్నా ఎంతో ఇష్టం నాకు.

ఆ ఇంట్లో వాళ్ళు దేవతలన్న విషయం నాకెలా తెల్సిందంటే— సతీష్ నా దగ్గర 'మైదానం' పుస్తకం అడిగి తీసుకెళ్ళాడు. అప్పటినుండీ సతీష్ నాకు చేరువయ్యాడు.

సతీష్ అమాయకుడు. చాలా విషయాలు మరీ చిన్న పిల్లాడిలా అడిగేవాడు. సతీష్‌కు పదిహేడేళ్ళుంటాయి. ఓ సారి సతీష్ చలం 'స్త్రీ' తీసి కెళ్ళి లైబ్రరీ ఆఖరి తారీఖు వచ్చేసినా తిరిగివ్వలేదు నాకు. ఇద్దరి ముగ్గుర్ని వాకబు చేసుకొని ఎలాగయితేనేం వాళ్ళ ఇల్లు తెలుసుకున్నాను. అప్పుడే ఆపాడు పడ్డ ఇంటితో పరిచయమయ్యింది. నిజానికి పుస్తకాలు సతీష్ చదవడానికే తీసికెళ్ళే వాడనుకున్నాను. కాని తీరా వాళ్ళింటికెళ్ళే సరికి ఇరవై అయిదేళ్ళ మెరుపు తీగ 'స్త్రీ'ని ఏకధాటిగా చదివి, అక్కడ కూచున్న మరో ఇద్దరికి వినిపిస్తోంది.

అక్కడ నన్నెవ్వరూ పట్టించుకోలేదు. వాళ్ళందరూ చలం రచనలో లీనమయ్యారు. కొంచెం సిగ్గేసింది. మరి కొంచెం భయమేసింది. ఆడవాళ్ళు చదవడానికయితే ఆ పుస్తకాలు అస్సలు ఇచ్చేవాడ్ని కాదు.

కొంత సేపు అక్కడే అలా నుంచోగా నన్ను గుర్తించినట్టుంది. పఠనం ఆపేసి నాకేసి చూస్తోంది ఆ పెద్దమ్మాయి ప్రశ్నార్థకంగా.

"సతీష్ ఇల్లిదేనండీ" అనుమానంగా అడిగాను. "మా తమ్ముడు ఊరెళ్ళాడండీ మీరూ..." తర్వాత ఏ మనాలో తెలీక ఆగిపోయినట్టుంది. ఈమె సతీష్ అక్కయ్యన్నమాట.

"అదేనండీ... పుస్తకం తీసి కెళ్ళాడు" మాటల్ని నమిలేసాను.

"మీరేనండీ వెంకటకృష్ణ గారా? రండి కూర్చోండి" అంటూ ఆ పెద్దమ్మాయే లోనికి తీసికెళ్ళి ఒక చెయ్యిలేని కుర్చీ చూపించి కూచోమంది. అక్కడున్న మిగతా ఆడమ్మాయిలు మరో గదిలోనికి పోయారు. కొంత సేపటికి వద్దంటున్నా వినిపించుకోకుండా కాఫీ త్రాగించారు.

నా గురించి సతీష్ ముందే వాళ్ళతో చెప్పిన మాటగా నా విషయాలేమీ ప్రత్యేకంగా అడగలేదు.

అలా పరిచయమయింది ఆ ఇంటితో నాకు.

ఆ మెరుపుతీగ పేరు వెంకటలక్ష్మి. ఆమె చెప్పింది వాళ్ళ కుటుంబం గురించి నాతో.

ఒకప్పుడు బాగా ఉన్నవాళ్ళే. తండ్రి బ్రతికున్నప్పుడు అన్ని వ్యసనాలకూ లోనయి ఆస్తిని హారతి కర్పూరం చేసాడు. అతను పోగా ఉన్న రెండెకరాలనూ కవులు కిచ్చి దాని మీద వచ్చే ఆదాయంతో తల్లీ నలుగురు చెల్లెళ్ళూ ఉన్ననాడు ఇంత తినీ లేనినాడు పస్తుంటూ జీవిస్తున్నారు.

వెంకటలక్ష్మి పి. యూ. సి. వరకూ చదివింది. మిగతా వాళ్ళు ఇద్దరు ఎనిమిదితో సరిపుచ్చారు. చివరిది ఇంట్లోనే అక్కల దగ్గర రాయడం చదవడం నేర్చుకుంది.

వెంకటలక్ష్మి తల్లి పూర్ణమ్మ ఎప్పుడూ దిగులుగా ఉన్నా లేనట్టే దేన్నీ పట్టించుకోదు. ఇంటి వ్యవహారమంతా వెంకటలక్ష్మి చూసుకుంటోంది.

వెంకటలక్ష్మితో పాటు నలుగురూ అందంగా ఉంటారు తెల్లగా. ఆ అందమే వాళ్ళకు శత్రువవుతుందేమో అని చెల్లెళ్ళమీద బెంగ వెంకటలక్ష్మికి.

ముఖ్యంగా ఆ ఇంటికి మగ దిక్కు లేక పోవడం మూలాన ఊర్లో వాళ్ళ గురించి కొన్ని చెడుపుకార్లు కూడా ఉన్నాయి. ఎన్నున్నా ఆ యింటితో నాకు సంబంధం ఎక్కువయింది.

ఓ సారి వెంకటలక్ష్మి చిరిగిపోయిన చీర కట్టుకొంటే కళ్ళనీళ్ళ పర్యంతరం అయింది. చీర కొనిచ్చాను. అభిమానం వలనో మరిదేని వలనో తీసుకోడానికి నిరాకరించినప్పటికీ బలవంతంగా ఇచ్చాను. అలాగే మిగతా ముగ్గురికీ కూడా కొత్త బట్టలు కొనిచ్చాను.

ఆ విధంగా ఆ కుటుంబంతో నాకు ముడిపడింది. ఓ రోజు మా ఇంటి కెళ్ళేసరికి నా శ్రీమతి అపరకాళిలా నా మీదకు లేచింది, "అప్పుడే వచ్చేశారేం? వాళ్ళతోటే ఉండి, వాళ్ళతోనే కాపరం చెయ్యండి" అని. ఏమని సర్ది చెప్పాలో నాకా సమయంలో పాలు పోలేదు.

కాని ఆ సంఘటన మాత్రం నా హృదయంలో సంచలనాన్నే లేపింది. అవును వాళ్ళతోనే ఎందుకు కాపురం చెయ్యకూడదు?

అప్పట్నుండీ—

ఆ యిల్లు పాడుపడ్డదే. అయితేనేం అందులో ఉండే మనుషులు దేవతలు అనిపించింది. ఆ యింట్లో నాకు చెప్పలేనంత మనశ్శాంతి కలుగుతుంది. దినంలో చాలా మటుకు అక్కడే గడపడం మొదలు పెట్టాను.

ఆ ఇంట్లో అందరూ నన్ను దేవుడిగా పూజిస్తారు. నా గురించేమీ పట్టించుకోనిది ఆ ఇంట్లో పూర్ణమ్మ


మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు!!

లక్ష్మీవారి

పిండి రుబ్బే యంత్రములు

ఇంటిపనికి, హోటల్సుకూ, కేంటీన్‌లకు, అత్యవసరమైనది.



* చక్కని పరుగు
* విద్యుచ్ఛక్తి తక్కువ
* దీర్ఘకాలమన్నిక

ఇవే వీటి విశేషాంశాలు.



వ్యాపార వివరములకు వ్రాయండి.

: తయారించువారు :

SRI LAKSHMI INDUSTRIES

25, DEVANGA HIGHSCHOOL ROAD :: COIMBATORE-641 002

—OSR

ఎల్లప్పుడూ ...




REGD. NO. 300188

"ఎమరాల్డ్" బనియన్లనే వాడండి

మాత్రమే. వెంకటలక్ష్మి అంటే నాకు ప్రత్యేకమయిన ప్రీతి. ఆమెతో ఏదో మాట్లాడాలనిపిస్తుంది. అంతలోనే ఆమెను చూస్తూ అసలు విషయం మర్చిపోతాను.

వెంకటలక్ష్మి వయసేం చిన్నది కాదు. నాకు సరిపోతుంది. ఈ వయసులో ఆమెకు పెళ్ళి కావడం కష్టమే ముఖ్యంగా ఈ పరిస్థితిలో నేను పెళ్ళి చేసుకుంటాననే సరికి ఎగిరి పెళ్ళికొప్పుకుంటుంది కాని ఆమెతో ఈ విషయం చెప్పడం ఎలా?

వెంకటలక్ష్మి చాలా సార్లు నన్ను తాకింది. కాని అనుకోకుండా తాకిందో, కావాలని తాకిందో నాకు తెలియదు కాని, ఆ తాకిడిని సొంతం చేసుకోవలని పించింది.

అనిపించిన తక్షణం ఆమెకు మరికొన్ని వస్తువులు కొనివ్వడం జరిగింది. నేనెందుకిస్తున్నానో బహుశా తెలిసే ఉంటుంది - ఇక ముందులా నిరాకరించడం చేయ లేదు.

ఒక్కో రోజు పొద్దు పడ్డ ఆ ఇంట్లోనే గడిపేస్తున్నాను రాత్రిలు కూడా. నా శ్రీమతి అలిగి దాని పుట్టింటికి పోయింది. అదీ ఒకందుకు మంచిదే అనిపించింది నాకా పరిస్థితుల్లో.

తెలుసుండి నేనా యింట్లో అసభ్యంగా ప్రవర్తించ లేదు. కాని ఈ రోజు మాత్రం వెంకటలక్ష్మిని చూసి నిగ్రహించుకోలేక పోతున్నాను.

# వెన్నెలరాత్రి

రచన: శ్రీ. ఎం. మాధవరెడ్డి.

ఆదివెన్నెలరాత్రి. చంద్రుడు తన దవళకాంతి దవళమైన వస్త్రాన్ని ప్రకృతి కన్యమీద కప్పి కౌగిలించుకొని నిదుర పోతున్నాడు. ప్రకృతి కన్యకు యిష్టములేదు కాబోలు అటుయిటూ మెసిలింది. పచ్చని చెట్లు ఒక్కసారి అటుయిటూ ఊగాయి. అప్పుడే భోజనాలు చేసి పిల్లలు పడుకున్నారు కదాయని నేను, (గౌరవార్థము) శ్రీమతి వెన్నెలలో విహరిద్దామని పైకొచ్చాము. దొంగ నిద్రపోతున్న పిల్లలు మమ్మల్ని ఎప్పుడు చూశారో గాని "నాన్నగారు! అమ్మా!!" అంటూ పరుగెత్తుకొచ్చారు. 'నాన్నగారు ఒక కథ చెప్పండి' నన్ను చుట్టేసుకొని మారాముగా అడిగింది చిట్టి. రాజా నేమా చెల్లెమాట తాళమేశాడు. ఇప్పుడేం కథల్లేవు, రేపు పొద్దున్నే చెప్తానని బుజ్జగించ బోయాను. ససేమిరా యిప్పుడే కావా

---

ఉదయాన్నే స్నానంచేసి కురుల చిక్కుల్ని విప్పదీస్తోంది. నాగమల్లి చెట్టుకి జేరబడి ఎండలో వెంకటలక్ష్మి.

పసుపు రాసిన బుగ్గలు పసిడి కాంతుల్ని వెదజల్లుతున్నాయి. ఎప్పుడూ లేని కోర్కెలు ఆమెపై ఉవ్వెత్తున లేస్తున్నాయి. మిగతా ముగ్గురు చెల్లెళ్ళూ స్నానం హడావిడిలో అవతల ఉన్నారు. ఆమె వేపు అడుగు వేస్తున్నాను కాని గుండె దడదడలాడుతోంది. ఆమె వేపు ఎందుకు నడుస్తున్నానో నాకే తెలియదు.

దగ్గర కెళ్ళి ఆమె నున్నని భుజాన్ని చూస్తూ ఉండిపోయాను. ఆ సమయంలో నాకొక్కటల్సింది. 'ఆడది" అని తెలుస్తోంది లీలగా.

"లక్ష్మీ" వీపు వెనకగా చేతులు వేసి గుండెల కద్దుకున్నాను. బిత్తర పోయి చూసింది. ఆ విశాలమయిన కళ్ళల్లో నాకు కన్పించేది దీనత్వం అసహాయత.